సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 16 ఏప్రిల్ 2025 | పేజీలు 8



9970 అసిస్టెంట్ లోకో పైలెట్ పోస్టులు







# టెన్త్ తర్వాత విద్యావకాశాలు

**SSC, RRB REASONING ★ APPSC ఎకానమి**





ప్రాచీనభారతదేశచరిత్ర

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్, స్కాన్ చేయండి




సాంఘికశాస్త్రం




బయాలజి

APPSC,TGPSC JL/DL/Group 2 Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర-1

**1. పాతరాతి యుగపు తొలిదశలో మానవుడు వాడిన పనిముట్లు ప్రధానంగా బయల్పడిన తొలి ప్రదేశం?**
1. సోహన్ లోయ  2. నర్మదా లోయ
3. లాంగనాజ్  4. ఇవేవీ కావు

**2. పాతరాతియుగపు మానవుడికి వర్షాకాలపు నివాస స్థలాలుగా ఉపయోగపడిన రెండు గుహలు ఏవి?**
1. బేతం చెర్ల  2. భిల్లసుర్గం
3. భింభేద్క(మధ్యప్రదేశ్) బెలాన్‌లోయ (ఉత్తరప్రదేశ్)
4. ఇవేవీ కావు

**3. మధ్యప్రాచీన శిలాయుగంలో పేరుగాంచిన పనిముట్లు రాతిపెచ్చులు కాగా వీటిని ఏ రాయితో చేసారు?**
1. క్వార్ట్‌జ్ రాయి  2. కంకరరాయి
3. చెకుముకిరాయి  4. ఇవేవీ కావు

**4. కంకరాతి పెచ్చుల తయారీ పరిశ్రమ ప్రాచీన మధ్య శిలాయుగానికి చెందింది. కాగా ఈ పరిశ్రమ బయల్పడిన ప్రదేశం ఏది?**
1. ఉత్తరప్రదేశ్‌లోని బెలాన్ లోయ
2. ఆంధ్రప్రదేశ్‌లోని బెలూం గుహలు
3. మహారాష్ట్రంలోని నెవసా నదీలోయ
4. ఇవేవీ కావు

**5. బరువైన గొడ్డళ్ళు, గులకరాళ్ళు, కొమ్ము ఆకారపు శిలాఖండాలు, ఇవి ఏ కాలానికి చెందినవి?**
1. తొలి పాతరాతి యుగం
2. మధ్య పాతరాతియుగం
3. మలి పాతరాతియుగం
4. మధ్యరాతియుగం


**6. మధ్యపాతరాతియుగంలో ప్రధానమయిన రాతి పెచ్చులు కంకరరాయితో చేయగా, మొన తేలిన రాతిముక్కలు, బరమా వంటి రంధ్రం చేసేందుకు ఉపయోగించే పరికరాలు, గీకుడు రాళ్ళు, గుండ్రని రాళ్ళు, వీటిని ఏ రాయితో చేసారు?**
1. క్వార్ట్‌రైజ్ రాయి  2. ఇసుకరాయి
3. చెకుముకిరాయి  4. నల్లరాయి

**7. మధ్యప్రదేశ్‌లోని 'భింభేద్కగుహ' ప్రధానంగా ఏ కాలానికి చెందింది?**
1. మలి పాతరాతియుగం
2. తొలి పాతరాతియుగం
3. మధ్య పాతరాతియుగం
4. నవీన రాతియుగం

**8. ఎముకలతో బొమ్మలు, గీకుడు వస్తువులు, ఉలిలు, బరమాలు తయారయిన కాలం ఏది?**
1. మలి పాతరాతి యుగం
2. తొలి పాతరాతియుగం
3. మధ్య పాతరాతి యుగం
4. ఇవేవీ కావు

**9. పాతరాతి యుగపు మానవుడి కళా నైపుణ్యానికి నిదర్శనమయిన ఎముకతో చేయబడిన బొమ్మ లభించిన ప్రదేశం ఏది?**
1. బెలూం లోయ  2. బెలాన్ లోయ
3. బొర్రాలోయ  4. భిల్లసుర్గం

**10. మధ్యరాతియుగం సుమారుగా ఎన్నివేల సంవత్సరాల క్రితం (బి.సి.) ఆరంభమయింది?**
1. 8000  2. 3000
3. 4000  4. 2000



**11. సూక్ష్మరాతి పనిముట్లు మానవుడు తయారు చేసిన కాలం ఏది?**
1. మధ్య ప్రాచీన శిలాయుగం
2. ప్రాచీన శిలాయుగం
3. మధ్య శిలాయుగం
4. నవీన శిలాయుగం

**12. మానవ నిర్మిత మొట్టమొదటి నివాస గృహం బయల్పడిన ప్రదేశం ఏది?**
1. రాజస్థాన్‌లోని బేజర్
2. ఉత్తరప్రదేశ్‌లోని సరాయి సహర్ రాయ్
3. ఆంధ్రప్రదేశ్‌లోని బెతంచెర్ల
4. మధ్యప్రదేశ్‌లోని భింభేద్క

**13. జంతువులను మచ్చిక చేయడం మధ్య రాతియుగపు మానవుడి లక్షణం కాగా, పెంపుడు జంతువుల ఎముకలు అసంఖ్యాకంగా బయల్పడిన ప్రదేశం ఏది?**
1. మధ్యప్రదేశ్‌లోని భింభేద్క
2. ఆంధ్రప్రదేశ్‌లోని బెతంచర్ల
3. రాజస్థాన్‌లోని బేజర్
4. ఆంధ్రప్రదేశ్‌లోని బొర్రాగుహలు

**14. మానవుడు తొలిగా మచ్చిక చేసిన జంతువు ఏది?**
1. మేక  2. కుక్క
3. ఆవు  4. గేదె

**15. మానవుడు వాడిన రాతిపరికరాలు నునుపుగా, నాగరికంగా తయారయిన దశ ఏది?**
1. నవీన రాతియుగం  2. మధ్యరాతియుగం
3. పాత రాతియుగం  4. ఇవేవీ కావు

**16. నవీన రాతియుగంలోకి ఒక లక్షణం అయిన వ్యవసాయం ప్రపంచంలో తొలిగా ఎక్కడ చేసారు?**
1. పశ్చిమాసియా లోయలో
2. మెసపటోమియాలో  3. పర్షియాలో
4. 1,2,3

**17. బెలుచిస్తాలోని కిల్‌ఘల్ మహ్మద్ ఏ కాలానికి చెందింది?**
1. నవీన రాతియుగపు చివరి దశ
2. నవీన రాతియుగపు చివరి దశ మరియు హరప్పా పూర్వదశ
3. హరప్పా దశ  4. మలి హరప్పా దశ

**18. చరిత్ర పూర్వదశలో మానవుడి సమాధులలో తప్పనిసరిగా కనిపించే వస్తువు ఏది?**
1. రాతి గొడ్డలి  2. జంతువుల ఎముకలు
3. కుండలు  4. ఆహారధాన్యాలు

**19. కాశ్మీర లోయలో శ్రీనగర్ వద్ద ఉన్న "బూర్జహాం" ఏ కాలపు పనిముట్లకు ప్రసిద్ధి చెందింది?**
1. నవీన రాతియుగం
2. మధ్య రాతియుగం
3. పాతరాతియుగం
4. మధ్యపాత రాతియుగం

**20. రాతియుగాల విభజనకు ప్రాతిపదిక ఏది?**
1. రాతి ఆయుధాల ఆకారం - పరిణామంలో వచ్చిన మార్పుల ఆధారంగా
2. మానవుడి శారీరక మార్పుల ఆధారంగా
3. అప్పటి మానవుడు తిరుగాడిన ప్రదేశాల ఆధారంగా
4. ఇతర దేశాల్లో జరిగిన మానవ పరిణామాల ఆధారంగా

**21. "ప్రిహిస్టరీ" అనే పదాన్ని మొట్టమొదటగా ప్రయోగించినది ఎవరు?**
1. థాంసన్  2. పీటర్సన్
3. డెటెర్రా  4. డేనియల్ విల్సన్

**22. ప్రపంచ ప్రాక్ చరిత్ర పిత ఎవరు?**
1. క్రిస్టియన్ జర్గున్ సన్ థాంప్సన్
2. రాబర్ట్ బ్రూస్‌ఫూట్
3. డెటెర్రా-పీటర్సన్  4. కమియాడే

**23. భారత ప్రాక్ చరిత్ర పితామహుడు ఎవరు?**
1. వీలర్  2. రాబర్ట్ బ్రూస్ ఫూట్
3. కమియాడే  4. హెన్రీ

**24. పాతరాతియుగపు మానవుడి జీవన విధానపు లక్ష్యం ఇది కాదు?**
1. ప్రధానవృత్తి వేట కాదు  2. ఆహార అన్వేషణ
3. విల్లు, బాణం, ఈటె ఆయుధాలను ఉపయోగించాడు
4. కొండగుహలలో నివసించేవాడు మరియు పశుప్రాయుడు

**25. "క్వార్ట్‌రైజ్ మానవుడు" అని ఏ కాలపు మానవుడిని అంటారు?**
1. పాత రాతియుగం  2. మధ్యరాతియుగం
3. నవీన రాతియుగం  4. ఇవేవీ కావు

**26. తనకు సమీపంలో లభించే ప్రకృతి ప్రసాదిత అంశంతో మానవుడు ఆవాసాలను ఏర్పాటు చేసుకోవటం ఆరంభించిన కాలం ఏది?**
1. మధ్యరాతియుగం  2. నవీన రాతియుగం
3. పాత రాతియుగం  4. ఇవేవీ కావు

**జవాబులు : 1)1, 2)3, 3)2, 4)3, 5)1, 6)2, 7)1, 8)1, 9)2, 10)1, 11)3, 12)2, 13)3, 14)2, 15)1, 16)4, 17)2, 18)3, 19)1, 20)1, 21)4, 22)1, 23)2, 24)1, 25)1, 26)1**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



### ఆస్ట్రేలియా ఖండము

- 2815 ఉత్తరం నుండి 5430 దక్షిణ అక్షాంశాల మరియు 11209 తూర్పు నుండి 10912 పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది. దీనినే ద్వీప ఖండం అని పిలుస్తారు.
- ఖండాలన్నింటిలో అతి చిన్నది.
- ఆస్ట్రేలియా 6 రాష్ట్రాలుగా విభజించబడి ఉంది. అవి 1. ఉత్తర ఆస్ట్రేలియా (2) దక్షిణ ఆస్ట్రేలియా (3) పశ్చిమ ఆస్ట్రేలియా (4) క్వీన్ లాండ్ (5) న్యూసౌత్ వేల్స్ (6) విక్టోరియా& టాస్మోనియా న్యూ సౌత్ వేల్స్ రాజధాని : సిడ్నీ
- ఈ ప్రాంతంలో లెడ్, జింక్ గనులకు ప్రసిద్ధి చెందిన కేంద్రం : బ్రోకెన్ హిల్స్

**పశ్చిమ ఆస్ట్రేలియా :**
- రాజధాని - పెర్త్




- కూల్ గార్టి, కాల్ గూర్టి బంగారు గనులు కలవు. విక్టోరియా, గిబ్సన్ ఎడారులు కలవు.
- కింబర్లి పీఠభూమి ఈ ప్రాంతం ఉత్తరాన విస్తరించి ఉంది.

**దక్షిణ ఆస్ట్రేలియా :**
- రాజధాని అడిలైడ్
- ఆస్ట్రేలియాలో లోతైన ప్రాంతమైన 'ఐర్' అనే ఉప్పు నీటి సరస్సు ఉంది.

**ఉత్తర ఆస్ట్రేలియా :**
- రాజధాని మరియు ముఖ్య ఓడరేవు : డార్విన్. దీనినే'ఆస్ట్రేలియా ముఖద్వారము' అనిపిలుస్తారు.
- సిమ్సన్ ఎడారి ఉంది.
- మాక్ డోన్‌లో రేంజ్ పర్వతాలు విస్తరించి ఉన్నాయి.
- ఆయార్ రాక్ అనే పవన క్రమక్షయ చర్య వలన పడిన ఇన్స్ లేబర్గ్ అనే భూస్వరూపం ఉంది.
- విక్టోరియా రాజధాని - మెల్ బోర్న్
- ముర్రే నది విక్టోరియా మరియు న్యూ సౌత్ వేల్స్ నుండి వేరు చేస్తుంది.
- ఆస్ట్రేలియాలోని ముఖ్యమైన పర్వత శ్రేణి : గ్రేట్ డివైడింగ్ రేంజ్ పర్వతాలు.
- ప్రపంచంలో కెల్లా అతి పెద్ద ప్రవాళ బిత్తిక : గ్రేట్ బారియర్ రీఫ్
- ఆస్ట్రేలియాలో అత్యంత ఎతైనశిఖరం: క్వాసి యాస్కో (2230 మీ.)



పాదం సుధాకర్
(ఫ్యాకల్టీ)

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవివై) :**

- ఈ పథకం 2007-08లో ప్రారంభించబడినది.
- 4% వృద్ధిరేటుతో వ్యవసాయాన్ని లాభదాయకమైన ఆర్థిక కార్యకలాపంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.
- కేంద్ర, రాష్ట్రములు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూర్చుతాయి.
- ఈశాన్య రాష్ట్రాలకు కేంద్రం 90%, రాష్ట్రం 10% నిధులను సమకూర్చుతాయి.
- కేంద్రపాలిత ప్రాంతాలలో 100% నిధులు కేంద్రం సమకూర్చుతుంది.
- వ్యవసాయం మరియు అనుబంధ రంగ పునరుజ్జీవనం కోసం వేతన విధానాలు : (రెమ్యునరేటివ్ అప్రోచ్ ఫర్ అగ్రికల్చర్ & అలైడ్ సెక్టార్ రెజువనేషన్)
- రాష్ట్రీయ క్రిష్ వికాస్ - యోజన పథకాన్ని 2017-18లో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన - వ్యవసాయం మరియు అనుబంధ రంగాల పునరుజ్జీవనం కోసం వేతన విధానాలుగా మార్చబడింది.
- వ్యవసాయం మరియు దాని సంబంధిత రంగాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం.
- మూడు సంవత్సరాలు అనగా 2017-18 నుండి 2019-20 వరకు 15,722 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు.
- రైతు ప్రయత్నాలను బలోపేతం చేయడం, నష్టాలను తగ్గించడం, వ్యవసాయం - వ్యాపార వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం దీని లక్ష్యాలు.
- కంద్రం, రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో ఈశాన్య రాష్ట్రాలలో 90:10 నిష్పత్తిలో ఖర్చులను భరిస్తాయి.
- గరిష్టంగా 6% వ్యవసాయ వృద్ధి రేటును సాధించడం ద్వారా 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడం ప్రధాన లక్ష్యంగా ఉంది.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ - ఎమ్‌ఎన్‌ఆర్‌ఇజిఎస్) :**

- ఈ పథకం ఫిబ్రవరి 2, 2006లో ప్రారంభమైనది.
- గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరంలో కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ఈ పథకం లక్ష్యం.
- మాజీ ప్రధాని డా. మన్మోహన్‌సింగ్, అనంతపురం జిల్లాలోని బండ్లపల్లి నుండి ఈ పథకాన్ని ప్రారంభించారు.
- 2024, ఆగష్టు నాటికి దేశంలో 740 జిల్లాలలో అమలు చేయబడుతున్నది. గ్రామీణ ప్రజల జీవన నాణ్యత మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం. దీనికోసం మన్నికైన ఆస్తులు మరియు మౌలిక సదుపాయాలను గ్రామీణ ప్రాంతాల్లో సృష్టించడం ఈ పథకం ఉద్దేశ్యం.
- నీటి సంరక్షణ, నేల మెరుగుదల, అడవుల పెంపకం, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ సమతుల్యతను ప్రోత్సహించడం మొదలైన పనులను చేపట్టటం జరుగుతుంది.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా గ్రామీణ-పట్టణ వలసలను తగ్గించడం ముఖ్యమైన ఉద్దేశ్యం.
- సమాన వేతనాలు మరియు మహిళలు యస్‌సి., యస్.టి మరియు ఇతర అట్టడుగు వర్గాలకు భాగస్వామ్యం కల్పించడం.
- లింగ సమానత్వం మరియు సామాజిక చేరికను ప్రోత్సహించడం ఈ పథకం యొక్క ముఖ్యమైన విధులు.
- ఉపాధిని కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే, అది ప్రజలకు నిరుద్యోగ భృతిని ఇస్తుంది.
- ఇది గ్రామీణ భారతదేశంలో సమ్మిళిత వృద్ధిని నిర్ధారించడానికి ఒక శక్తివంతమైన సాధనంగా చెప్పవచ్చు.
- లబ్ధిదారుల్లో కనీసం మూడోవంతు మహిళలు ఉండే విధంగా జాగ్రత్త పడడం జరుగుతుంది.
- కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం వ్యవసాయ కూలీలకు చట్టమైన కనీస వేతనాల ప్రకారం వేతనాలు చెల్లించవలసి ఉంటుంది.



- పనిచేసే హక్కు కి హామీ ఇచ్చే సామాజిక చర్యగా ఈ పథకం ప్రవేశపెట్టబడింది.

**ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పిఎమ్‌కెయస్‌వై)**

- జులై 1, 2015లో ప్రారంభించబడింది.
- ఈ పథకం నినాదం హర్ ఖేత్ కో పానీ
- నీటి వృధాను తగ్గించడం, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం సాగు విస్తీర్ణాన్ని విస్తరించడం ఈ పథకం లక్ష్యాలు.
- 'ఒక్క చుక్కకు ఎక్కువ పంట'ను నిర్ధారించడానికి సబ్సిడీ ద్వారా మైక్రో ఇరిగేషన్ కూడా ప్రోత్సహించబడుతుంది.
- 2024-25 బడ్జెట్‌లో ఈ పథకం అమలు కోసం రూ. 9339 కోట్లు కేటాయించారు.

**పరంపరగత్ కృషి వికాస్ యోజన :**

- ఈ పథకంను 2015లో ప్రారంభించారు.
- దేశవ్యాప్తంగా 5 లక్షల హెక్టారుల భూమిలో వ్యవసాయ రసాయనాలను ఉపయోగించకుండా సేంద్రీయ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**లక్ష్యాలు :**

1. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం.
2. ఎరువులు, రసాయనాలు వాడకాన్ని తగ్గించడం.
3. దిగుబడిని పెంచి నేల ఆరోగ్యాన్ని మెరుగు పరచడం.

- ఈ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో సహాయం అందిస్తాయి. ఈశాన్య మరియు హిమాలయ రాష్ట్రాల విషయంలో 90:10 నిష్పత్తిలో సహాయం అందించబడుతుంది. కేంద్రపాలిత ప్రాంతాలకు 100% సహాయం కేంద్రమే అందిస్తుంది.
- 2025-26 వరకు అదనంగా 6,00,000 హెక్టార్ల సేంద్రీయ వ్యవసాయం చేయాలని ఈ పథకం ప్రతిపాదించింది.

**పధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్‌ఎఫ్‌బివై) :**

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 18, ఫిబ్రవరి 2016న ప్రారంభించారు.
- రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో సహాయపడే పంట వైఫల్యానికి వ్యతిరేకంగా సమగ్ర బీమా రక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ పథకం వన్ నేషన్ - వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.
- ఇది జాతీయ వ్యవసాయ బీమా పథకం మరియు సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం అనే రెండు పథకాలను భర్తీ చేస్తుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING CODING-DECODING

1. ఒక కోడ్ భాషలో SPACE LETTER ను TQBDF గా కోడ్ చేయబడింది. అయితే PURSE ని ఎలా కోడ్ చేస్తారు?

   ఎ. QTSRF　　బి. OVQTD
   సి. ESRUP　　డి. QVSTF

   జవాబు : "SPACE" LETTERS ను కోడ్ భాషలో కోడ్ చేస్తే ప్రతి లెటర్ తరువాత లెటర్స్ వస్తున్నాయి.
   S after Letter is P
   P after Letter is Q
   A after Letter is B
   C after Letter is D
   E after Letter is F
   Now, SPACE can be coded as "PQBDF".
   Similarly, PURSE can be coded as
   P after Letter is Q
   U after Letter is V
   R after Letter is S
   S after Letter is P
   E after Letter is F
   Now, PURSE can be coded as QVSPF.

2. ఒక కోడ్ భాషలో PLANE ను కోడింగ్‌లో OK2MD గా రాస్తే TRAIN ను ఏ విధంగా కోడ్ చేస్తారు?

   ఎ. SQHM　　బి. UQBHO
   సి. SQZHM　　డి. USBJM

   జవాబు :ఈ సీరీస్‌లో PLANE కోడింగ్‌లో రాస్తే ఇందులో ప్రతి లెటర్‌కి ముందున్న లెటర్స్ వస్తాయి.
   PLANE లో
   P before Letter is O
   L before Letter is K
   A before Letter is Z
   N before Letter is M
   E before Letter is D
   Now, "PLANE" is coded as "OKZMD".
   Simlarly,
   TRAIN is coded as
   T before Letter is S
   R before Letter is Q
   A before Letter is Z
   I before Letter is H
   N before Letter is M
   TRAIN coded as "SQZHM".

3. ఒక కోడ్ భాషలో TAIL ను VCKN గా రాస్తే అదే విధంగా PEACE ను ఎలా రాస్తారు?

   ఎ. RGCEG　　బి. QFBDF
   సి. RDZBD　　డి. QECEG

   జవాబు : ఈ సీరీస్‌లో TAIL లో ప్రతి లెటర్‌లో దాని తరువాత 2 స్థానంలో ఉన్న లెటర్ వస్తున్నది.
   T after 2 letters - V
   A after 2 letters - C
   I after 2 letters - K
   L after 2 letters - N
   Now, TAIL is coded as VCKN. Similarly, PEACE can be coded as
   P after 2 letters - R
   E after 2 letters - G
   A after 2 letters - C
   C after 2 letters - E
   E after 2 letters - G
   Now, PEACE can be coded as RGCEG

4. కోడ్ భాషలో CROWN ను BSNZM గా రాస్తే BOARD ను ఎలా రాస్తారు?

   ఎ. ANZQC　　బి. APZSC
   సి. CPBSE　　డి. CNBQE

   జవాబు : CROWN పదంలో లెటర్ కోడింగ్‌లో ఒక అక్షరము ముందు మరియు ఒక అక్షరం తరువాత లెటర్‌తో కోడింగ్ వస్తుంది.
   ఇపుడు CROWN లో
   C before letter is B
   R after letter is S
   O before letter is N
   W after letter is X
   N before letter is M
   Now, CROWN is coded as BSNXM.
   Similarly, BOARD can be coded as
   B before letter is A
   O after letter is P
   A before letter is Z
   R after letter is S
   D before letter is C
   Now, BOARD can be coded as APZSC



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం సాంఘికశాస్త్రం




(గత సంచిక తరువాయి.....)


- విజయనగరంలోని దేవాలయాలు - విరూపాక్ష, పంపాదేవి

**విజయనగర నిర్మాణం**

- అబ్దుల్ రజాక్ ప్రకారం 7 వలయాలతో ఏర్పడింది, కోటగోడలు కలిగి ఉంది.
- డోమింగో ఫెయిజ్ ప్రకారం - దుర్భేధ్యమయిన కోటగోడలు, గోపురాలు, విశాలమైన వీధులు, అందమైన భవనాలు, ముత్యాల వ్యాపారం, వజ్రాల వ్యాపారం, వస్త్రాల వ్యాపారం. సాయంత్రం పూట గుర్రాలు, కూరగాయలు, పండ్లు, కలప వస్తువుల సంత జరిగేది.
- పురావస్తు శాస్త్రవేత్తల ప్రకారం నగరంలో నాలుగు భాగాలుండేవి. 1వ భాగం - గుట్టపైన ఆలయాలు. 2వ భాగం - పంటభూములు, కాలువలు. 3వ భాగం - అంతఃపురం, రాజభవనాలు, నాయకుల విలాసాలు. 4వ భాగం - సామాన్యప్రజలు.
- విజయనగరం రాజులు మేలిరకం గుర్రాలను........నుండి దిగుమతి చేసుకున్నారు - అరేబియా, ఇరాన్
- సైన్యంలో ముస్లిం యోధులను నియమించినది - 2వ దేవరాయలు
- సైనిక శిబిరంలో మసీదులు నిర్మించినది - రెండవ దేవరాయలు
- సైన్యంలో తుపాకులను, ఫిరంగులను ప్రవేశపెట్టినది - రెండవ దేవరాయలు.
- భారతదేశంలోనే ఆధునిక అశ్వదళం, సైనిక దళాలను రెండిటిని కలిపి శక్తివంతమైన సైన్యాన్ని ఏర్పరిచినది - 2వ దేవరాయలు.
- విజయనగర రాజు వద్ద లక్షలకొద్ది బలమైన సైన్యంలో 35,000 అశ్వదళం సిద్ధంగా ఉండేది అని పేర్కొన్న యాత్రికుడు - డోమింగో ఫేజ్
- అమరం అనగా - నిర్ణీత ప్రాంతంపై రెవెన్యూ శిస్తు వసూలు చేసే అధికారం.
- వీరి అమరనాయక విధానం ఢిల్లీ సుల్తానుల రెవెన్యూ విధానంలోని పోలిన పద్ధతి - ఇక్తాలకు అధిపతులైన అమీర్‌లతో సమానం.
- శ్రీకృష్ణ దేవరాయల కాలం - సా.శ. 1509 నుండి 1529
- పోర్చుగీసువారు గోవాలోని ఓడరేవుల వద్ద స్థావరాలు ఇతని కాలంలో ఏర్పరచుకున్నారు - శ్రీకృష్ణదేవరాయలు
- శ్రీకృష్ణదేవరాయలు పోర్చుగీసువారితో సంబంధాలు నెలకొల్పుటకు కారణం - గుర్రాలు, ఫేలుడు సామాగ్రి పొందుటకు
- తన సైన్యంలో పోర్చుగీసు దళాలను చేర్చుకున్నది - శ్రీకృష్ణదేవరాయలు.
- విజయనగర సామ్రాజ్యంలో సైనిక దళ ప్రదర్శన కవాతు నిర్వహించే రోజు - విజయదశమి.
- శ్రీకృష్ణ దేవరాయలు స్వయంగా సందర్శించిన దేవాలయాలు - తిరుపతి, అహోబిలం, శ్రీశైలం.
- శ్రీకృష్ణదేవరాయలు రచించిన తెలుగు గ్రంథం - ఆముక్త మాల్యద
- ఆముక్తమాల్యద అను గ్రంథానికి ఆధారం - ఆండాళ్ అను తమిళ కవయిత్రి జీవితం
- శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులు - అష్ట దిగ్గజాలు. 1) అల్లసాని పెద్దన 2) ధూర్జటి 3) తెనాలి రామకృష్ణ 4) ముక్కు తిమ్మన 5) పింగళి సూరన 6) రామరాజభూషణుడు 7) మాదయగారి మల్లన 8) అయ్యలరాజు రామభద్రుడు
- రాక్షసతంగడి / తళ్ళికోట యుద్ధం జరిగినది - సా.శ. 1565. 5గురు బహమనీ సుల్తాన్‌లు, ఆళియరామరాయల మధ్య
- తళ్లికోట యుద్ధం అనంతరం రాజధాని - చంద్రగిరి (తిరుపతి దగ్గర)
- గోల్కొండ కుతుబ్‌షాహి సామ్రాజ్యాన్ని స్థాపించినది - సా.శ. 1512. బహమనీ సుల్తాన్‌ల గవర్నర్ అయిన కులీకుతుబ్ షా.
- తెలుగు సాహిత్యాన్ని పోషించి, బ్రాహ్మణులను, దేవాలయాలను ఆదరించి మల్కిభరామునిగా పేరుగాంచినది - ఇబ్రహీం కుతుబ్‌షా
- ఇబ్రహీం కుతుబ్‌షా పోషించిన కవులు - సింగనాచార్య, అద్దంకి గంగాధర, కందుకూరి రుద్రకవి, పొన్నగంటి తెలగణార్య
- ఇబ్రహీం కుతుబ్‌షా నిర్మించినది - హుసేన్ సాగర్ (డిజైనర్ హజరత్ హుస్సేన్ షా వలి), పురానా పూల్
- ఇబ్రహీం కుమారుడు మహ్మద్ కులీకుతుబ్‌షా నిర్మించినవి - హైదరాబాద్ (మీర్‌మోమిన్ అస్తరాబాది డిజైనర్), చార్‌మినార్, మక్కామసీద్, జుమా మసీద్
- మక్కామసీదు ప్రత్యేకత - మక్కానుండి తెచ్చిన మట్టితో ఇటుకలు చేయించి గోపుర నిర్మాణంలో వాడారు.
- ఒక గదిలో ప్రవక్త మహ్మద్ వెంట్రుకలు కూడా ఉన్నాయి.
- మహ్మద్ కులీ ఏ భాషలో కవి - పర్షియా, ఉర్దూ
- మహ్మద్ కులీ కుతుబ్ షా కూతురు - హయత్ భక్షీ బేగం
- హయత్ భక్షీ మసీదును నిర్మించినది - హయత్ భక్షీ బేగం హయత్ నగర్‌లో నిర్మించినది
- మాసాబ్‌ట్యాంక్‌ను నిర్మించినది - కానమ్ ఆగా
- మాసాహెబ్ అనగా - హయత్ భక్షి బేగం
- పదకవిత రాసే క్షేత్రయ్యను సత్కరించినది - అబ్దుల్లా కుతుబ్ షా
- కుతుబ్‌షాహీలలో చివరివాడు - అబుల్ హసన్ తానీషా
- కంచెర్ల గోపన్న (రామదాసు)ను పాల్వంచ తహశీల్దార్‌గా నియమించి జైలులో బంధించినది - అబుల్ హసన్ తానీషా
- కుతుబ్‌షాహీల కాలంలో ప్రధాన ఓడరేవు - మచిలీపట్నం
- కుతుబ్‌షాహీల 7 సమాధులు గల ప్రాంతం - గోల్కొండ కోట దగ్గర ఇబ్రహీం బాగ్
- కుతుబ్ షాహీల సమాధుల వాస్తు శైలి - పర్షియన్, హిందూ శైలి
- షాజహాన్ తాజ్‌మహల్ కట్టించడానికి కారణం - కుతుబ్‌షాహీ సమాధులు
- గోల్కొండ కోటను ఆక్రమించినది - ఔరంగజేబు (1687)

**మొఘల్ సామ్రాజ్యం**

- బాబర్ భారతదేశంపై దండెత్తినది - 1526
- మొఘలుల రాజ్య పాలన - 1550 నుండి 1707




**రాక్షసతంగడి యుద్ధం ఎవరి మధ్య జరిగింది..?**

- బాబర్ ఆక్రమణలు - 1504 కాబుల్, 1526 ఢిల్లీ, ఆగ్రా
- బాబర్ ఎవరిని ఓడించి ఢిల్లీ, ఆగ్రాలను నియంత్రణలోకి తెచ్చుకున్నది - ఇబ్రహీం లోడి (1526)
- హుమాయున్‌ను ఓడించినది - షేర్‌ఖాన్
- హుమాయున్ ఇరాన్‌కు పారిపోయి ఎవరి సాయం పొందినాడు - సఫావిద్
- హుమాయున్ తిరిగి ఢిల్లీని ఆక్రమించినది - 1555
- హుమాయున్ మరణించినది - 1556
- అక్బర్ చక్రవర్తి అయినది - 1556. (13 సం.ల వయస్సులో)
- ముగ్గురు సోదరులను చంపి షాజహాన్‌ను జైలులో వేసినది - ఔరంగజేబు
- ఔరంగజేబు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినది - గురుతేజ్ బహదూర్, గోవింద్‌సింగ్, శివాజీ
- ఔరంగజేబు ఆక్రమణలు - బీజాపూర్ 1685, గోల్కొండ - 1687
- రాజపుత్ర రాకుమార్తెలు - జహంగీర్ తల్లి : అంబర్ (జైపూర్) రాకుమార్తె, షాజహాన్ తల్లి: జోద్‌పూర్ రాకుమారి.
- మొగలుల అధికారాన్ని వ్యతిరేకించిన రాజపుత్రులు - చిత్తూరుకు చెందిన సిసోడియా రాజపుత్రులు
- జాగీర్లలో పన్నులు వసూలు చేసేవారు - మున్సబ్‌దారులు
- మున్సబ్‌దార్ల సంఖ్య అధికంగా ఉన్న పాలనా కాలం - ఔరంగజేబు
- జబ్ట్ విధానం అనగా - ప్రతీ ప్రాంతాన్ని బ్లాక్‌లుగా నిర్ణయించి, ప్రతి బ్లాక్‌కు ప్రత్యేక శిస్తును ఏర్పాటు చేసారు.
- జబ్ట్ విధానంను ప్రవేశపెట్టినది - అక్బర్ ఆర్థికమంత్రి తోడర్‌మల్లు
- జబ్ట్ విధానం సాధ్యపడలేని ప్రాంతాలు - గుజరాత్, బెంగాల్
- అక్బర్ విధానాలను ఏ గ్రంథంలో వివరించారు - అబుల్ ఫజల్ రాసిన అక్బర్ నామా
- సుల్హ్-ఇ-కుల్ (ప్రపంచశాంతి) భావనను ప్రవేశపెట్టినది - అక్బర్
- ఔరంగజేబు అభిమానించిన మతం - సున్నీమతం
- షాజహాన్ 20వ పాలనాకాలం సం. రాసిన అధికార పత్రం ప్రకారం మున్సబ్‌దార్లు - 8000 మున్సబ్‌దార్లు, 445 ఉన్నతశ్రేణి మున్సబ్‌దార్లు (5.6%)
- ఉన్నతశ్రేణి మున్సబ్‌దార్ల జీతభత్యాలు - ఆదాయంలో 61.5%
- ఔరంగజేబు కాలంలో మొగలులకు వ్యతిరేకంగా పోరాటం చేసినది - సర్వాయి పాపన్న (వరంగల్)
- పాపన్న పాలనా కాలం - 1687-17214
- పాపన్న రాజధాని - ఖిలాషాపూర్ (వ.గో)
- సర్వాయి పాపన్న నియంత్రించిన కోటలు - నల్గొండ-భువనగిరి, కొలనుపాక, వరంగల్-తాటికొండ, చిర్యాల, కరీంనగర్ - హుజురాబాద్ హుస్నాబాద్
- సర్వాయి పాపన్న నిర్మించిన మొదటికోట - సర్వాయిపేట
- పాపన్న నిర్మించిన చెక్‌డ్యాం - తాటికొండ
- పాపన్న చంపిన ఔరంగజేబు అనుచరుడు - ఖాసింఖాన్
- పాపన్నతో యుద్ధంలో పారిపోయినది - రుస్తుందిల్‌ఖాన్
- వరంగల్ కోటను పాపన్న ఆక్రమించినది - 1, ఏప్రిల్ 1708
- పాపన్న మరణం - సా.శ. 1712
- అసఫ్ జాహి వంశ స్థాపకుడు -1 చిన్‌ఖులిచ్‌ఖాన్ / నిజామ్-ఉల్-ముల్క్
- నిజాంల పాలనాకాలం - 1524-1748
- మహబూబ్ అలీఖాన్ నిర్మాణాలు - అసఫియా గ్రంథాలయం, విక్టోరియా స్మారక .........., మహబూబియా పాఠశాల.

**మొగలు రాజుల పాలనా కాలం**

- బాబర్ - 1526-1530
- హుమాయున్ - 1530-1556
- అక్బర్ - 1556-1605
- జహంగీర్ - 1605-1627
- షాజహాన్ - 1627-1658
- ఔరంగజేబు- 1658-1707

దుర్శెట్టి రాజశేఖర్,
MA BEd, Sr. ఫాకల్టీ
కొమురం భీమ్ స్టడీ సర్కిల్,
ఆసిఫాబాద్.



Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్–1

(గత సంచిక తరువాయి.....)

**121. జాబితా–1ని జాబితా–2 తో సరిపోల్చండి. దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా–1 | జాబితా–2 |
|---|---|
| ఎ. ముస్లిం కమ్యూనిటీకి ప్రత్యేక ప్రాతినిధ్యం | 1. భారత ప్రభుత్వ చట్టం, 1935 |
| బి. ప్రావిన్సులలో ద్వైయార్కీ | 2. ఇండియన్ కౌన్సిల్స్ యాక్ట్, 1892 |
| సి. సూచించబడిన ఫెడరేషన్ | 3. ఇండియన్ కౌన్సిల్స్ యాక్ట్, 1909 |
| డి. వార్షిక ప్రకటన చర్చ | 4. ఇండియన్ కౌన్సిల్ యాక్ట్, 1861 |
| | 5. భారత ప్రభుత్వ చట్టం, 1919 |

కోడ్‌లు :
1. ఎ-3,బి-5,సి-1,డి-2
2. ఎ-3,బి-5,సి-1,డి-4
3. ఎ-4,బి-5,సి-1,డి-2
4. ఎ-3,బి-5,సి-2,డి-1

**122. ఫైనాన్స్ కమిషన్‌కు సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది తప్పు?**
1. ఫైనాన్స్ కమిషన్ ఒక పాక్షిక న్యాయ సంస్థ
2. ఫైనాన్స్ కమిషన్‌లో ఒక ఛైర్మన్ మరియు నలుగురు ఇతర సభ్యులు ఉంటారు.
3 ఫైనాన్స్ కమిషన్ సలహా పాత్ర పోషిస్తుంది.
4. ఆర్టికల్ 290 ద్వారా ఫైనాన్స్ కమిషన్ స్థాపితమైంది.

**123. భారతదేశ రాజ్యాంగ ప్రవేశికలో క్రింది లక్ష్యాలలో ఏది పొందుపరచబడలేదు?**
1. రాజకీయ స్వేచ్ఛ (పొలిటికల్ లిబర్టీ)
2. ఆలోచనా స్వేచ్ఛ (లిబర్టీ ఆఫ్ థాట్)
3. విశ్వాసం యొక్క స్వేచ్ఛ
4. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ

**124. భారత అటార్నీ జనరల్ గురించి క్రింది ప్రకటనలలో సరైనది (వి) ఏది/ఏవి?**
1. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి అర్హత ఉన్న వ్యక్తిని భారత అటార్నీ జనరల్‌గా రాష్ట్రపతి నియమిస్తారు.
2. భారత భూభాగంలోని అన్ని కోర్టులలో అతనికి వాదన వినిపించే హక్కు ఉంటుంది.
3. అతను ప్రధానమంత్రికి విశ్వాసమున్నంత వరకు పదవిలో ఉంటాడు.
4. అతను పార్లమెంటు నిర్ణయించే విధంగా వేతనం పొందవచ్చు.

1. 1 మరియు 2 మాత్రమే 2. 1 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే 4. పైవన్నీ

**125. జాబితా–ఎ లోని వివిధ దేశాల వారి రాజ్యాంగాలను జాబితా–బిలో భారతదేశం స్వీకరించిన రాజ్యాంగ అంశాలతో సరిపోల్చండి.**

| జాబితా–ఎ | జాబితా–బి |
|---|---|
| ఎ. బ్రిటీష్ రాజ్యాంగం | 1. అవశేష అధికారాల ఆలోచన |
| బి. ఐరిష్ రాజ్యాంగం | 2. చట్టపాలన ఆలోచన |
| సి. అమెరికా రాజ్యాంగం | 3. రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు |
| డి. కెనడా రాజ్యాంగం | 4. జ్యుడీషియల్ రివ్యూ అధికారం |

కోడ్‌లు :
1. ఎ-3,బి-4,సి-2,డి-1
2. ఎ-2,బి-3,సి-4,డి-1
3. ఎ-3,బి-1,సి-4,డి-2
4. ఎ-4,బి-1,సి-2,డి-3

**126. రాష్ట్రపతి వ్యవస్థకు సంబంధించి క్రింది వాటిలో సరైనవి ఏవి?**
1. రాష్ట్రపతి రాష్ట్రానికి అధిపతి.
2. రాష్ట్రపతి ప్రభుత్వానికి అధిపతి
3. అధ్యక్షుడు నేరుగా ప్రజలచే ఎన్నుకోబడతారు.
4. రాష్ట్రపతి శాసనసభకు జవాబుదారీగా ఉంటారు.


1. 1,2 మరియు 4 మాత్రమే సరైనవి
2. 1 మరియు 3 మాత్రమే సరైనవి
3. 1,2 మరియు 3 మాత్రమే సరైనవి
4. 2 మరియు 4 మాత్రమే సరైనవి.

**127. రాష్ట్ర ఆర్థిక సంఘం గురించిన క్రింది ప్రకటనలలో సరైనది (వి) ఏది(వి)?**
1. ఈ కమిషన్ రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వాల ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తుంది.
2. ఇది ఒకవైపు రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాల మధ్య మరియు మరోవైపు గ్రామీణ మరియు పట్టణ స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయాల పంపిణీని కూడా సమీక్షిస్తుంది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ 4. పైవేవీ కావు.

**128. భారత ఉపరాష్ట్రపతి గురించి ఈ క్రింది ప్రకటనలలో సరైనది (వి) ఏది(వి)?**
1. ఉపరాష్ట్రపతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోబడతారు.
2. ఉపరాష్ట్రపతి రాజ్యసభకు ఎక్స్-అఫీషియో ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
3. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనే వరకు మాత్రమే ఉపరాష్ట్రపతి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

1. 1 మరియు 2 మాత్రమే
2. 1 మరియు 3 మాత్రమే
3. 2 మరియు 3 మాత్రమే 4. 1,2,3 అన్నీ




**129. ఈ క్రింది ఏ సమయాలలో, సభ్యులు తాము ముఖ్యమైనదిగా భావించే ఏదైనా ఒక విషయాన్ని లేవనెత్తడానికి స్వేచ్ఛని కలిగి ఉంటారు?**
1. శూన్య సమయం 2. ప్రశ్న సమయం
3. 1 మరియు 2 రెండూ 4. పైవేవీ కావు.

**130. కార్యనిర్వాహక జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పార్లమెంటుకు లభ్యమయ్యే అత్యంత శక్తివంతమైన ఆయుధం**
1. అవిశ్వాస తీర్మానం 2. శూన్య సమయం
3. ప్రశ్న సమయం 4. ఎన్నికలు.

**131. జాబితా–ఎ లోని క్రింది వాటిని జాబితా–బితో సరిగ్గా పోల్చండి.**

| జాబితా–ఎ | జాబితా–బి |
|---|---|
| ఎ. నిబంధన 137 | 1. రిట్‌లను జారీ చేయటం ద్వారా సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను పునరుద్ధరించడం. |
| బి. నిబంధన 226 | 2. సుప్రీం కోర్టు ఏదైనా తీర్పును లేదా ఇచ్చిన ఆదేశాలను సమీక్షించే అధికారం. |
| సి. నిబంధన 13 | 3. ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం రిట్‌లు జారీ చేసే అధికారం హైకోర్టులకు కూడా ఉంది. |
| డి. నిబంధన 32 | 4. సుప్రీంకోర్టు సంబంధిత చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించవచ్చు. |

కోడ్‌లు :
1. ఎ-3, బి-4, సి-2, డి-1
2. ఎ-2, బి-3, సి-4, డి-1
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-4, బి-1, సి-2, డి-3

**132. జమ్ము కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చినది ఎప్పుడు?**
1. 31, అక్టోబరు 2019
2. 31, అక్టోబరు 2018
3. 31, అక్టోబరు 2017
4. 31 అక్టోబరు 2020

**133. ప్రకటన (ఎ) – ఆస్తిహక్కు రాజ్యాంగ్‌లో 12వ భాగంలో నిబంధన 300-ఎ ప్రకారము చట్టపరమైన హక్కుగా చేయబడినది.**
**కారణం (ఆర్) – 44వ సవరణ చట్టం 1978 ప్రాథమిక హక్కుల జాబితా నుండి ఆస్తి హక్కును తొలగించింది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం కానీ (బి) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

**134. పంచాయితీ రాజ్ వ్యవస్థకు సంబంధించి 1978లో అశోక్ మెహతా కమిటీ ఏమి సిఫార్సు చేసింది?**
1. నాలుగు సంవత్సరాల కాలవ్యవధితో రెండు అంచెల వ్యవస్థ
2. నాలుగు సంవత్సరాల కాల వ్యవధితో మూడు అంచెల వ్యవస్థ
3. ఐదేళ్ల కాల వ్యవధితో రెండు అంచెల వ్యవస్థ
4. ఆరు సంవత్సరాల కాల వ్యవధితో మూడు అంచెల వ్యవస్థ

**135. ఈ క్రింది వాటిలో ప్రధానమంత్రి సిఫార్సుపై రాష్ట్రపతి చేసే నియామకాలు ఏది/ఏవి?**
1. భారత ప్రధాన న్యాయమూర్తి
2. సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయమూర్తులు
3. భారతదేశం అటార్నీ జనరల్
4. రాష్ట్రాల గవర్నర్లు

1. 1 మరియు 2 మాత్రమే 2. 1 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే 4. పైవన్నీ

**136. పంచాయితీ రాజ్ సంస్థలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఈ క్రింది నిబంధనలలో సరైనవి ఏవి?**
1. ఈ సంస్థల సభ్యులు నేరుగా ప్రజలచే ఎన్నుకోబడతారు.
2. ఈ సంస్థను రద్దు చేయబడినప్పటి నుండి 3 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించాలి.
3. పంచాయితీలలో మహిళలకు 1/3 వంతు రిజర్వేషన్లు కల్పించబడతాయి.
4. సభ్యుడు కావటానికి కనీస వయస్సు 21 సంవత్సరాలు.

1. 1, 2 మరియు 3 మాత్రమే
2. 2,3 మరియు 4 మాత్రమే
3. 1,3 మరియు 4 మాత్రమే 4. పైవన్నీ

**137. క్రింది ప్రకటనలను పరిగణించండి.**
**ప్రతిపాదన (ఎ) – రాజ్యాంగంలోని అత్యంత వివాదాస్పద నిబంధనలలో ఒకటి నిబంధన 356.**
**కారణం (ఆర్) – అది రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా కొనసాగించబడలేనపుడు విధించబడుతుంది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం కానీ (బి) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

**138. ప్రకటన (ఎ) – మాండమస్ సాధారణంగా చట్టం చేయడానికి ప్రభుత్వానికి ఇవ్వబడదు.**
**కారణం (ఆర్) – విధాన నిర్ణయము లేనిచో మాండమస్ ఉండదు. విధానము నిర్ణయించబడిన తరువాత విధానములోని అంశాలను అమలు చేయించవచ్చును.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం కానీ (బి) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

**139. ప్రకటన (ఎ) – రాజ్య విధాన నిర్దేశక సూత్రాలను న్యాయస్థానం ద్వారా స్వతంత్రంగా అమలు చేయుటకు వీలుకాదు.**
**కారణం (ఆర్) – అవి శాసనాలు చేయడానికి మార్గదర్శకాలుగా పనిచేస్తాయి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఎ) (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం కానీ (బి) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

**140. భారత రాజ్యాంగంలో ఈ క్రింది ప్రకటనలు ఉన్నాయా?**
**ప్రకటన (ఎ) – సమాజపు వస్తు వనరుల యాజమాన్యం, నియంత్రణ ప్రజలందరి ఉమ్మడి మేలుకు దోహదపడునట్లు పంపిణీ చేయవలెను.**
**ప్రకటన (బి) – ఆర్థిక వ్యవస్థ యొక్క నిర్వహణ, సంపద మరియు ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణకు దారితీసి, ప్రజల ఉమ్మడి మేలుకు హానికరం కారాదు.**
1. రెండు ప్రకటనలు (ఎ) మరియు (బి) లేవు
2. రెండు ప్రకటనలు (ఎ) మరియు (బి) ఉన్నవి
3. ప్రకటన (ఎ) మాత్రమే ఉన్నది.
4. ప్రకటన (బి) మాత్రమే ఉన్నది.

**141. క్రింది వాటిలో ఏవి రాజ్య విధాన నిర్దేశక సూత్రాలలో ఉన్నాయి?**
ఎ. ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్)
బి. ప్రసూతి సహాయం
సి. జీవన భృతి డి. అటవీ సంరక్షణ
ఇ. స్మారక చిహ్నముల సంరక్షణ

1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. ఎ,బి,సి,డి మరియు ఇ

**జవాబులు :**
121) 1, 122) 4, 123) 1, 124) 1,
125) 2, 126) 3, 127) 3, 128) 4,
129) 1, 130) 1, 131) 2, 132) 1,
133) 1, 134) 1, 135) 4, 136) 3,
137) 1, 138) 1, 139) 1, 140) 2, 141) 4

సూర్య



# టెన్త్ తర్వాత విద్యావకాశాలు...




**తెలుగు రాష్ట్రాలలో పదవ తరగతి ఫలితాలు మరో వారంలో వెలువడనున్నాయి. దీంతో తరువాత ఏం చదవాలనే దానిపై విద్యార్థులు దృష్టి సారించారు. తోటి స్నేహితులు తీసుకున్నారు కదా! అని ఆసక్తి లేకుండా ఏదో ఒక కోర్సులో జాయిన్ అయితే భవిష్యత్తు అయోమయంగా, గందరగోళంగా మారే ప్రమాదం ఉంది. పదో తరగతి తర్వాత ఏ కోర్సులు ఉంటాయి..ఏ కోర్సు తీసుకుంటే కెరీర్ బాగుంటుంది? ఏ రంగంలో ఎటువంటి అవకాశాలు ఉంటాయి? వంటి వివరాలు తెలుసుకుందాం...**

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ జీవితంలో కీలక దశలో ఉన్నారు. ఇపుడు విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలి. టీచర్లు, పెద్దల నుంచి సరైన సలహాలు, సూచలను తీసుకొని అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. ముందుగా పదో తరగతి తర్వాత గల వివిధ కోర్సుల వివరాలు తెలుసుకుందాం...

### ఇంటర్మీడియట్

పదో తరగతి తరువాత ఎక్కువమంది విద్యార్థులు ఎంచుకునే కోర్సు ఇంటర్మీడియట్. ఇంటర్ పూర్తి చేసి ఇంజనీర్ లేదా డాక్టర్ కావాలనేది చాలా మంది విద్యార్థుల కల. నేడు కార్పొరేట్ కళాశాలలు పెరిగిపోవటం వల్ల విద్య పూర్తిగా వ్యాపారీకరణ చెందింది ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపులు మాత్రమే ఆఫర్ చేస్తున్నాయి. ముందుగా ఇంటర్మీడియట్ తర్వాత గ్రూపులు వివరాలు తెలుసుకుందాం..

### ఇంటర్ గ్రూపులు-

**ఎంపీసీ గ్రూపు:** ఇంజనీర్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకునే వారు ఇంటర్మీడియెట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఎంపీసీ గ్రూపులో చేరొచ్చు. ఇంటర్ తర్వాత ఐఐటీ–జేఈఈ, ఈఏపీసెట్(గతంలో ఎంసెట్) వంటి ఎంట్రన్ రాసి ఇంజనీరింగ్ కాలేజీల్లో సీటు సంపాదించవచ్చు. లేదా బీఎస్సీ, ఎమ్మెస్సీ వంటి ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.

**బైపీసీ:** బైపీసీ గ్రూపులో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుంటాయి. వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే వారు ఎంచుకునే గ్రూప్ ఇది. బైపీసీ తర్వాత నీట్ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ అవవచ్చు. లైఫ్ సైన్సులపై ఆసక్తి కలిగి వైద్యవిద్య అభ్యసించాలనుకునేవారు ఈ గ్రూపు తీసుకోవచ్చు.

**సీఈసీ, ఎంఈసీ:** సీఈసీ గ్రూపులో సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ఎంఈసీ గ్రూపులో మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులుంటాయి. ప్రస్తుత కార్పొరేట్ యుగంలో ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. వ్యాపార వ్యవహారాలు, గణాంకాల విశ్లేషణపై ఆసక్తి ఉన్నవారు సీఈసీ, ఎంఈసీ గ్రూపులను ఎంపిక చేసుకోవచ్చు. కామర్స్‌లో నైపుణ్యాలున్న వారు చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ వంటి ప్రొఫెనల్ కోర్సుల్లో రాణించేందుకు ఈ గ్రూపులు అనుకులమైనది.

**హెచ్ఈసీ:** హెచ్ఈసీ గ్రూపులో హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ సబ్జెక్టులుంటాయి. ఉన్నతవిద్య మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల (సివిల్స్, గ్రూప్స్) సన్నద్ధతకు ఈ గ్రూపు అనుకూలమైనది.

### పాలిటెక్నిక్

పదవ తరగతి తరువాత విద్యార్థులకు త్వరగా ఉద్యోగం, ఉపాధి లభించాలంటే అన్నింటికన్నా సులువైన మార్గం పాలిటెక్నిక్ కోర్సు చేయడం. చిన్న వయసులోనే ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత సాంకేతిక విద్యకు ఈ కోర్సులు బలమైన పునాదులు వేస్తాయి. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఈ పరీక్షను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ నిర్వహిస్తోంది. ఇందులో సాధించిన ర్యాంకు ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్‌కండీషనింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (బీటెక్/ బీఈ) కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. దీనికి ECET రాయాల్సి ఉంటుంది. డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు స్వయం ఉపాధిని కూడా పొందొచ్చు.




### అగ్రికల్చర్ పాలిటెక్నిక్

అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల కాల పరిమితి రెండేళ్లు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమాలలో ప్రవేశాలు పొందాలంటే పదో తరగతి మాత్రమే అర్హత. దీనికి అగ్రి పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ అర్హత పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల సంస్థలు వంటివాటిలో ఉద్యోగాలు లభిస్తాయి.

### ట్రిపుల్‌ఐటీలు

ఇంటర్‌తోపాటు ఇంజినీరింగ్ విద్య ఆరేళ్లు ఉచితంగా చదువుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రిపుల్‌ఐటీలు ఉన్నాయి. పదో తరగతిలో సాధించిన గ్రేడ్ పాయింట్లు లేదా పరీక్షలో చూపిన ప్రతిభతో వీటిలో ప్రవేశాలు పొందవచ్చు.

### రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ....

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదవవచ్చు. ప్రవేశపరీక్ష ఆధారంగా విద్యార్థులను వీటిలో చేర్చుకుంటున్నారు. వీటిలో ప్రవేశం లభిస్తే ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పిస్తారు. విద్యార్థులకు ఇంటర్‌తో పాటు ఐఐటీ–జేఈఈ, ఈఏపీసెట్, నీట్ వంటి ఎంట్రన్స్ టెస్టులకు కోచింగ్ కూడా ఇస్తారు.

### ఐటీఐ/ఇండస్ట్రియల్ ట్రైనింగ్

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్‌లు సాంకేతిక రంగంలో శిక్షణ ఇస్తాయి. ఇవి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (డీజీఈటీ) పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. మూడు నెలల నుంచి మూడేళ్ల కాల పరిమితి గల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, టర్నర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్ తదితర కోర్సులు చదవవచ్చు. ఈ కోర్సులు పూర్తయ్యాక అప్రెంటీస్‌గా పనిచేయవచ్చు. ఈ విధమైన కోర్సులను పూర్తిచేసిన వారికి స్వయం ఉపాధి అవకాశాలతో పాటు రైల్వే, ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ తదితర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభ గల విద్యార్థులకు త్వరగా ఉపాధి పొందాలంటే సాంకేతిక విద్య అభ్యసిం చటం ఉత్తమ మార్గం. సాంకేతిక విద్య కోసం అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. అలాగే అనేక ప్రభుత్వ ఐటీఐలు కూడా ఉన్నాయి. ఒకేషనల్ కోర్సులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అందిస్తున్నారు.

### వొకేషనల్ కోర్సులు


ఇంటర్మీడియెట్ వొకేషనల్ కోర్సులు రెండేళ్ల కాల వ్యవధిగల కోర్సులు. క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆఫీస్ అసిస్టెన్స్‌షిప్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్ వొకేషనల్ కోర్సుల్లో టెక్నికల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ సెకండియర్‌లో ప్రవేశం పొందవచ్చు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే అప్రెంటీస్ పరీక్ష రాసే అవకాశం ఈ కోర్సులు చదివిన ఐటీఐ విద్యార్థులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రైల్వేలు, గెయిల్, సెయిల్ వంటి భారీ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చు.

### స్వయం ఉపాధి పథకాలు

పదవ తరగతి తరువాత స్వల్ప కాల వ్యవధి గల అనేక స్వయం ఉపాధి ఉపాధి పథకాలను ప్రభుత్వం అందిస్తోంది. శ్రామిక విద్యాపీఠాలు,సెట్విన్ వంటి సంస్థలు అనేక స్వల్పకాలిక కోర్సులను అందిస్తున్నాయి వీటిలో మల్టీమీడియా, కాల్ సెంటర్ ట్రైనింగ్, ఆఫీస్ ఆటోమేషన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ , ఫోటోగ్రఫీ, రేడియో అండ్ టీవీ మెకానిజం, సెల్ఫోన్ మెకానిజం, ఫొటోగ్రఫీ వంటి కోర్సులు ఉన్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా టైలరింగ్, బ్యూటీషియన్ సాఫ్ట్ టాయ్స్ తయారీ వంటి కోర్సులు కూడా ఉన్నాయి ఈ కోర్సులన్నీ స్వల్ప ఫీజుతోను మరికొన్ని ఉచితంగాను ప్రభుత్వం అందిస్తోంది, ఈ కోర్సులను అభ్యసించిన యువత వెంటనే స్వయం ఉపాధి ద్వారా జీవితంలో నిలదొక్కుకోవచ్చు. తల్లిదండ్రులు వివిధ కోర్సులు, వాటికి గల భవిష్యత్తు అవకాశాలు (ఉద్యోగ, ఉపాధి అవకాశాలు) గురించి తెలుసుకుని, తమ పిల్లలకు వివరించి వారి ఆసక్తిని గమనించి, అభిరుచికి అనుగుణంగా సరైన కోర్సులో చేర్పిస్తే వారికి మంచి భవిష్యత్తును కల్పించిన వారు అవుతారు.



- డా॥ వి.సతీష్




### పారామెడికల్ కోర్సులు

వైద్య రంగంలో పారామెడికల్ కోర్టులకు విపరీతమైన డిమాండ్ ఉంది. పదవ తరగతి తర్వాత పారామెడికల్ కోర్సులలో డిప్లమా లేదా సర్టిఫికెట్ చేయడం ద్వారా సత్వరం ఉపాధి పొందవచ్చు. నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరవీ, ఆప్తాలజీ రేడియో థెరపీ, ఈసీజీ టెక్నాలజీ వంటి వాటిలో సర్టిఫికెట్ డిప్లమా కోర్సులు చేయవచ్చు. వీటికి అధిక డిమాండ్ ఉండటం వల్ల ఈ కోర్సులను అభ్యసించిన యువత కోర్సు పూర్తి ఐన వెంటనే ఉద్యోగావకాశాలు పొందవచ్చు.

### కోర్సును ఎలా ఎంచుకోవాలి?

కోర్సును ఎంచుకునే ముందు విద్యార్థులు తమ స్వీయ సామర్థ్యాలను విశ్లేషించుకోవాలి. ముందుగా ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి, ఆదిశగా అడుగు లేయాలి. ఒక సబ్జెక్టులో ఆసక్తి, ప్రావీణ్యం లేదనే కారణంతో ఇష్టం లేకుండా ఇంకో దాన్ని ఎంచుకోకూడదు. ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉంటే ఎంపీసీని ఎంపికకోవచ్చు. బయాలజీని బాగా ఇష్టపడేవాళ్లు బైపీసీని ఎంచుకోవచ్చు కానీ మ్యాథ్స్‌పై భయంతో బైపీసీని తీసుకోకూడదు. సరైన కోర్సు ఎంపికలో ఈ క్రింది మూడు అంశాలు ముఖ్యమైనవి.

1. విద్యార్థి అభిరుచి 2. విద్యార్థి తెలివితేటలు
3. కుటుంబ ఆర్థిక పరిస్థితి

విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించి తమ ఆసక్తికి, అభిరుచిలకు అనుగుణంగా ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సరైన కోర్సును ఎంపిక చేసుకోవాలి.

AP/TG TET, DSC స్పెషల్

# బయాలజీ




## జీవక్రియలలో సమన్వయం

**1. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించే వ్యవస్థ?**
1. రక్తప్రసరణ వ్యవస్థ 2. జీర్ణ వ్యవస్థ
3. అంతఃస్రావీ వ్యవస్థ 4. నాడీ వ్యవస్థ

**2. పెరిస్టాలిసిస్ చలనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయి?**
1. కేంద్రనాడీ వ్యవస్థ
2. పరధీయ నాడీ వ్యవస్థ 3. మజ్జాముఖము
4. అనియంత్రిత నాడీ వ్యవస్థ

**3. ఆహారాన్ని నమిలేటప్పుడు పైకి, కిందకి, ముందుకు, వెనుకకు కదిలించేటపుడు తోడ్పడే కండరాలు?**
1. స్తంభాకార కండరాలు
2. వలయాకార కండరాలు
3. ఉపరితల కండరాలు
4. అంతర కండరాలు

**4. శ్వాసక్రియలోని ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాస క్రియలను నియంత్రించునది ఏది?**
1. మస్తిష్కము
2. అనుమస్తిష్కము 3. మధ్య మెదడు
4. మజ్జాముఖము

**5. నీటిని పునఃశోషణ చేసే జీర్ణవ్యవస్థలోని భాగము ఏది?**
1. జీర్ణాశయం 2. ఆంత్రమూలము
3. చిన్నప్రేగు 4. పెద్ద ప్రేగు

**6. కోలాన్ అను భాగం ఉండునది?**
1. ఆంత్రమూలం 2. జీర్ణాశయం
3. చిన్నప్రేగు 4. పెద్దప్రేగు

**7. మలాన్ని నిల్వచేయు ట్యాంక్‌లాగా పనిచేయునది?**
1. పెద్దప్రేగులోని కోలాన్ ఎడమభాగం
2. పెద్దప్రేగులోని కోలాన్ కుడిభాగం
3. పెద్దప్రేగులోని కోలాన్ చివరిభాగం
4. పెద్దప్రేగులోని కోలాన్ మధ్యభాగం

**8. వ్యాధి నిరోధక వ్యవస్థ ఆహారనాళంలో చేరే ఎంతశాతం వ్యాధికారకాలను సంహరిస్తుంది?**
1. 50% 2. 60%
3. 70% 4. 80%


**9. జీర్ణకోశం నుండి మెదడుకు ఆకలి సంకేతాలను చేరవేయునది?**
1. డయన్ సెఫలాన్ మరియు వేగస్ నాడీ–మధ్య మెదడు
2. డయన్ సెఫలాన్ మరియు 5వ కపాలనాడీ–ముందు మెదడు
3. డయన్ సెఫలాన్ మరియు వేగస్ నాడీ–ముందు మెదడు
4. డయన్ సెఫలాన్ మరియు 5వ కపాలనాడీ–మధ్య మెదడు

**10. వాంతి చేసుకొనునపుడు బయటకి నెట్టివేయబడేది?**
1. బోలస్ 2. కైమ్
3. కైల్ 4. పైవన్నీ

**11. జీర్ణాశయం 100% ఖాళీ అవడానికి పట్టే సమయం?**
1. 2.5 నుండి 3 గం.
2. 2.5 గం. 3. 3 నుండి 5 గం.
4. 4 నుండి 5 గం.

**12. ఆకలి ప్రచోదనాలను నియంత్రించే వ్యవస్థ?**
1. కేంద్ర నాడీ వ్యవస్థ
2. పరదీయ నాడీ వ్యవస్థ
3. స్వయంచోదిత నాడీ వ్యవస్థ

Human Digestive System




4. సహానుభూత పరనాడీ వ్యవస్థ

**13. ఆహారం అవసరం లేదు అన్నపుడు విడుదలయ్యే హార్మోన్?**
1. గ్రీలిన్ 2. లెప్టోన్
3. లైపేజ్ 4. లెప్టిన్

**14. ఆకలి ప్రచోదనాలను దీని నియంత్రణలో ఉంటాయి?**
1. హార్మోనులు 2. నాడీ వ్యవస్థ
3. హార్మోనులు, నాడీవ్యవస్థ
4. హార్మోనులు, స్వయంచోదిత నాడీవ్యవస్థ

**15. జీర్ణనాడీవ్యవస్థ ఉండునది?**
1. జీర్ణాశయం
2. ఆహారవాహిక నుండి పాయువు
3. నోటి నుండి పాయువు
4. జీర్ణాశయం నుండి పాయువు

**16. వెనిగర్‌లో ఉంచిన చాక్‌పీస్ ప్రయోగం ద్వారా తెలిసేది?**
1. నాలుకను అంగిలికి నొక్కి పెట్టినపుడే మనకు రుచి తెలుస్తుంది.
2. ఆహార పదార్ధం లాలాజలంలో కరిగినపుడే మనకు రుచి తెలుస్తుంది.
3. రుచికి, వాసనకు మధ్య గల సంబంధం
4. ఆహారాన్ని యాంత్రికంగా ముక్కలు చేయవలసిన అవసరం.

**17. ఆహారాన్ని నోటి కుహరంలో నెట్టడం లోను మరియు నోటిచుట్టూ కదిలించడంలో తోడ్పడే కండరాలు? –**
1. వలయాకారపు కండరాలు
2. అంతర కండరాలు
3. ఉపరితల కండరాలు
4. ఆయుత కండరాలు

**18. ఆకలి ప్రచోదనాలను ఉత్పత్తి చేయు ప్రక్రియలో పాల్గొనే వ్యవస్థలు?**
1. జీర్ణవ్యవస్థ, నాడీ వ్యవస్థ, అంతస్రావీ వ్యవస్థ మాత్రమే
2. జీర్ణవ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థ మాత్రమే
3. జీర్ణవ్యవస్థ, అంత్రస్రావీవ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ మాత్రమే
4. జీర్ణవ్యవస్థ, అంత్రస్రావీవ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థ మాత్రమే

**19. లాలాజల అమలైజ్ ఆహారంతో చర్య జరుపుటకు ఏ మాధ్యమం అవసరం?**
1. ఆమ్ల మాధ్యమం
2. క్షార మాధ్యమం
3. తటస్థ మాధ్యమం 4. పైవన్నీ

**20. నెమరువేయు జంతువులు రెండవసారి నెమరువేయు ఆహారం?**
1. బోలస్ 2. కైమ్
3. కైల్ 4. పైవన్నీ

**21. ఆహారపదార్థాలపై టింక్చర్ అయోడిన్ పరీక్ష జరిపినపుడు ఏర్పడే ఏ రంగు పిండిపదార్ధాల ఉనికి తెలియజేస్తుంది?**
1. నలుపు 2. ముదురునీలం
3. నీలి–నలుపు 4. ముదురు నలుపు

**22. చిన్నప్రేగులు స్రవించే హార్మోనులు**
1. సెక్రటిన్, కొలసిస్టోకైనిన్
2. సెక్రటిన్,కొలసిస్టోకైనిన్, ట్రిప్సిన్
3. సెక్రటిన్, కొలిసిస్టోకైనిన్, ఖైమోట్రిప్సిన్
4. సెక్రటిన్, కొలిసిస్టోకైనిస్, పెప్సిన్

**23. మానవులు 'అంతర్గత దహన యంత్రం' వంటివారు. ఎందుకంటే**
1. ఆహారపదార్థాలు జీర్ణమై శక్తి విడుదల అవుతుంది.
2. శ్వాసక్రియ ద్వారా కార్బన్‌డైఆక్సైడ్ వెలువరిస్తారు.
3. జీర్ణక్రియ చివరిదశలో వ్యర్థాలను విసర్జిస్తారు.
4. శక్తివంతమైన జీర్ణరసాలను స్రవిస్తారు.

**24. రక్తంలో ఆల్బుమిన్‌ల సాధారణ స్థాయి?**
1. 3.5 – 4.0 2. 6.0 – 7.5
3. 3.0 – 5.0 4. 3.4 – 5

**25. కైమ్ ఏ రూపంలో ఉంటుంది?**
1. ఘన 2. ద్రవ
3. ఘన, ద్రవ 4. అర్ధ ఘన

**26. తేనెటీగలు, చీమలు, కందిరీగలలో జరిగే ప్రత్యుత్పత్తి రకం?**
1. అలైంగిక ప్రత్యుత్పత్తి
2. లైంగిక ప్రత్యుత్పత్తి
3. లైంగిక, అలైంగిక ప్రత్యుత్పత్తి
4. పార్థినోజెనెసిస్ మాత్రమే.

**27. సమవిభజన పూర్తి అవటానికి పట్టే సమయం?**
1. 40–60 సె.
2. 40–60 ని. 3. 40–60 గం.
4. 40–60 రోజులు

**28. జీర్ణాశయంలోని హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఈ ఎంజైమ్ చర్యలను తోడ్పడును.**
1. పెప్సిన్ 2. ట్రిప్సిన్
3. సెక్రటిన్ 4. కొలిసిస్టోకైనిన్

**29. జీర్ణవ్యవస్థలో పెరిస్టాలిసిస్ చలనాలు జరిగే చోటు**
ఎ. ఆహారవాహిక బి. జీర్ణాశయం
సి. చిన్నప్రేగు డి. పెద్దప్రేగు
1. 'ఎ' మాత్రమే 2. ఎ,బి
3. ఎ,బి,సి 4. ఎ,బి,సి,డి

**30. GERD Means**
1. Gastric End Renal Disease
2. Gastro Esophageal Reflux Disease
3. Gastric Endoscopy Renal Disease
4.Gastro Entrology Rythumic Disease.

**జవాబులు :**
1)3, 2)4, 3)4, 4)4, 5)4, 6)4, 7)1, 8)3, 9)3, 10)2, 11)4, 12)1, 13)4, 14)3, 15)2, 16)4, 17)1, 18)4, 19)2, 20)1, 21)3, 22)1, 23)2, 24)3, 25)4, 26)3, 27)2, 28)1, 29)4, 30)2



D. Sai Sree Reddy
Content Writer

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఏప్రిల్ 7 - ఏప్రిల్ 13**

- హిందువులపై విద్వేషపూరిత దాడుల నేపథ్యంలో, హిందూఫోబియాను అధికారికంగా గుర్తిస్తూ ఓ బిల్లును అమెరికాలోని జార్జియా స్టేట్ ప్రవేశపెట్టింది.
- అమెరికాలోని హడ్సన్ నదిలో హెలికాప్టర్ కూలిన ప్రమాదంలో టెక్ దిగ్గజ కంపెనీ సిమెన్స్ సీఈవో అగస్టీన్ ఎస్కోబార్ దుర్మరణం చెందారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90రోజులు వాయిదా వేశారు.
- చైనాపై 104 శాతం సుంకాలను విధిస్తున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. అయితే, అమెరికా బెదిరింపులకు భయపడమని తాముకూడా అమెరికా వస్తువులపై సుంకాలను విధిస్తున్నట్లు చైనా పేర్కొంది.
- పనామా కాలువ ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అమెరికా (పెంటగాన్) స్పష్టం చేసింది.
- పసిఫిక్ మహాసముద్రంలోని ద్వీప దేశమైన పపువా న్యూ గునియాలో భారీ భూకంపం సంభవించింది
- సుమారు పది వేల ఏళ్ల క్రితం అంతరించిన డైర్ జాతికి చెందిన తోడేళ్లను జన్యు ఇంజినీరింగ్ పద్ధతిలో పునర్ సృష్టించారు.
- బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారినట్లు మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు.
- ముంబై 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్పగించింది.
- ప్రపంచవ్యాప్తంగా ప్రసూతి మరణాలపై ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదిక ప్రకారం, భారత్ రెండో స్థానంలో ఉంది. 2023లో భారతదేశంలో రోజుకు సగటున 700 మాతృమరణాలు జరిగాయని నివేదిక పేర్కొంది.
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బెర్లిన్‌ను విభజించినట్లే ఉక్రెయిన్‌ను కూడా నియంత్రణ మండలాలుగా విభజించాలని అమెరికా ప్రత్యేక రాయబారి జనరల్ కీత్ కెల్లాగ్ సూచించారు.
- అణు ఒప్పందానికి సంబంధించి ఒమన్ వేదికగా ఇరాన్-అమెరికా పరోక్ష చర్చలు జరిపాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి, అమెరికా ప్రతినిధి స్టీవ్‌విట్కాఫ్ మస్కట్‌లో ఒమన్ విదేశాంగ మంత్రి బదర్‌అల్ బుసైది వేర్వేరుగా సమావేశమయ్యారు.

## రాష్ట్రీయం

**ఏప్రిల్ 7 - ఏప్రిల్ 13**

- ప్రముఖ రంగస్థల కళాకారుడు, బోలెం రామారావుకు జాతీయ బంగారు నంది అవార్డు - 2025 లభించింది.
- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఐదు ఉత్తమ మొక్క జొన్న హైబ్రిడ్ రకాలను విడుదల చేసింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన అఖిల భారత మొక్క జొన్న పరిశోధన సమన్వయ సమావేశంలో దక్కన్ హైబ్రిడ్ మక్కా 144, డీహెచ్‌ఎం 182, డీహెచ్‌ఎం 193, డీహెచ్‌ఎం 206, డీహెచ్‌ఎం 218 రకాలను విడుదల చేసింది. డీహెచ్‌ఎం 144 (తెలంగాణ మక్కా-6) రకంలో అధిక పిండి పదార్థాలు ఉండటం వల్ల ఇథనాల్ ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుంది. డీహెచ్‌ఎం 206 (తెలంగాణ మక్కా-3) మెట్ట సాగుకు అనుకూలం, ఎండు తెగులును సమర్థవంతంగా తట్టుకుంటుంది.
- జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

## జాతీయం

**ఏప్రిల్ 7 - ఏప్రిల్ 13**

- జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం రాజ్యాంగంలోని 201 అధికరణ కింద రాష్ట్రపతి నిర్వహించాల్సిన బాధ్యతలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. 201 అధికరణ ప్రకారం గవర్నర్ ఒక బిల్లుకు సమ్మతి తెలియచేయకుండా రిజర్వ్‌లో ఉంచితే అప్పుడు అది రాష్ట్రపతి పరిధిలోకి వెళుతుంది. దానికి రాష్ట్రపతి సమ్మతి తెలియచేయాలి. అయితే ఇందుకు కాల పరిమితిని రాజ్యాంగం నిర్దేశించలేదు. అలాంటి బిల్లులను తిరస్కరించే అధికారం రాష్ట్రపతికి లేదని, సమ్మతి తెలియచేయడం లేదా పెండింగ్‌లో ఉంచడం తప్ప రాష్ట్రపతికి వేరే ప్రత్యామ్నాయం లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. 201 అధికరణ కింద రాష్ట్రపతి నిర్వర్తించే అధికారాలు ఈ చట్టానికి అతీతమని భావించరాదని మూడు నెలలకు మించి జాప్యం జరిగిన పక్షంలో తగిన కారణాలను నమోదు చేసి సంబంధిత రాష్ట్రానికి తెలియ చేయాలని ధర్మాసనం తీర్పులో ఆదేశించింది.
- గవర్నర్ నివేదించిన బిల్లులపై తనకు బిల్లులు అందిన తేదీ నుంచి మూడు నెలల్లోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నిర్ణీత కాల పరిమితి లోగా ఎలాంటి చర్య తీసుకోని పక్షంలో సంబంధిత రాష్ట్రాలు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని కూడా ధర్మాసనం పేర్కొంది









- ఉత్తరాఖండ్‌లో చార్ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు ఈయాత్రలో యమునోత్రి, గంగోత్రి, కేదార్నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు.
- ప్రఖ్యాత సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ ఇసుకతో శిల్ప కళను ప్రదర్శించటంలో ఆయన చేసిన కృషికిగాను 'ద ఫ్రెడ్ డారింగ్టన్ శాండ్ మాస్టర్ అవార్డ్'ను అందుకున్నారు.
- తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్లో నోటిఫై చేసింది
- వక్ఫ్ బిల్లును బెంగాల్లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ తెలిపారు.
- ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయ పరిపాలనా అధినేత్రి, రాజయోగిని దాది రతన్ మోహిని (101) అహ్మదాబాద్‌లో మరణించారు.
- జమ్ము కశ్మీర్లోని ఉధంపూర్లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి వాతావరణ మార్పుల పరిశోధన కేంద్రాన్ని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ప్రారంభించారు.
- పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ (సవరణ) చట్టం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 8నుంచి అమలులోకి వచ్చింది.
- మన దేశంలోని బ్యాంకు ఖాతాదారుల్లో 39.2 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 42.2 శాతం మహిళా బ్యాంకు ఖాతాదారులు ఉన్నారు.
- సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు.
- తమిళంలో బోర్డులు ఏర్పాటుచేయని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విద్యా సంస్థలు, దుకాణాలకు మే నెల నుంచి రూ.2వేల జరిమానా విధించనున్నారు.
- భారత్లో వర్షపు నీటిలో ఆమ్లత్వం పెరుగుతున్నట్టు వెల్లడైంది. విశాఖ, ప్రయాగ్రాజ్, పుణే వంటి నగరాల్లో పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.
- హైదరాబాద్ స్టార్టప్ కంపెనీ 'స్కైరూట్ ఏరోస్పేస్' విక్రమ్-1 రాకెట్ కోసం సిద్ధం చేసిన 'కలాం-100' ఇంజిన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగం మూడో స్టేజీని 'కలాం-100' ఇంజిన్తో చేపట్టనున్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం



### 9,970 అసిస్టెంట్ లోకో పైలెట్ పోస్టుల భర్తీ

దేశవ్యాప్తంగా రైల్వే రీజియన్లలో 9,970 అసిస్టెంట్ లోకో పైలెట్ పోస్టుల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. టెన్తో పాటు ఐటీఐ చేసిన వారు, సంబంధిత రంగంలో డిప్లొమా, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు ఈ పోస్టులకు అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తులు ఏప్రిల్ 12న ప్రారంభమైనాయి. 2025 జూలై 1వ తేదీ నాటికి 18-30 ఏళ్ల మధ్య వయసున్న అర్హులైన అభ్యర్థులు మే 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ వయో పరిమితిలో ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్ల సడలింపు ఉంది.

**ఆర్ఆర్‌బీ జోన్ల వారీగా ఖాళీల వివరాలు..**

సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 376
ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 700
ఈస్ట్ కోస్ట్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 1,461
ఈస్ట్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 868
నార్త్ ఈస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 100
నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 125
నార్తన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 521
సౌత్ వెస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 679
సౌత్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 989
సౌత్ ఈస్ట్‌సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 568
సౌత్ ఈస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 921
సదరన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 510
వెస్ట్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 759
వెస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 885
మెట్రో రైల్వే కోల్‌కతాలో పోస్టుల సంఖ్య: 225



ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతితో పాటు ఐటీఐ పూర్తి చేసి ఉండాలి. లేదా సంబంధిత విభాగంలో మూడేళ్ల ఇంజినీరింగ్‌లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ డిగ్రీ చేసి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 01,2025 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల చొప్పున గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో మే 11, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250, ఇతరులకు రూ.500 చొప్పున చెల్లించాలి.

ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**రాత పరీక్ష విధానం**

సీబీటీ 1 పరీక్ష మొత్తం 75 ప్రశ్నలకు 75 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. తప్పు సమాధానాలకి నెగెటివ్ మార్కులుంటాయి. మ్యాథ్స్, మెంటల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, జనరల్ అవేర్‌నెస్ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. రాత పరీక్ష మొత్తం 60 నిమిషాలపాట జరుగుతుంది. సీబీటీ 2లో రెండు విభాగాలు ఉంటాయి. పార్ట్ ఏలో 90 నిమిషాల వ్యవధిలో మ్యాథ్స్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాల నుంచి ఇచ్చే 100 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. పార్ట్ బి విభాగానికి 60 నిమిషాల వ్యవధిలో సంబంధిత ట్రేడ్ సిలబస్ నుంచి ఇచ్చే 75 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. దీనికి కూడా నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. వివరాలకు https://www.rrbapply.gov.in వెబ్‌సైట్ చూడండి.

### హెచ్‌ఏఎల్‌లో 98 టెక్నీషియన్ పోస్టులు

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్)లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 98 టెక్నీషియన్ పోస్టులతో పాటు గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటిస్ పోస్టుల కోసం దరఖాస్తులు కోరుతున్నారు. టెక్నీషియన్ పోస్టుల్లో డిప్లొమా టెక్నీషియన్(మెకానికల్) 20, డిప్లొమా టెక్నీషియన్(ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, ఇన్స్ట్రుమెంటేషన్) 26, ఆపరేటర్(ఫిట్టర్) 34, ఆపరేటర్(ఎలక్ట్రీషియన్), ఆపరేటర్(మెషినిస్ట్)3, ఆపరేటర్(షీట్ మెటల్ వర్కర్)1 ఉద్యోగాలు ఉన్నాయి. పోస్టును బట్టి డిప్లొమా, ఐటీఐ పాసైన వారు అర్హులు. ఈనెల 18వ తేదీలోగా అప్లై చేసుకోవచ్చు.

### ఏపీ ఇంటర్ ఫలితాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 12 విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. విద్యార్థులు వాట్సాప్ లేదా https://resultsbie.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు. మే 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ప్రాక్టికల్ పరీక్షలు మే 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్నాయి.

### తెలంగాణ టెట్ 2025 నోటిఫికేషన్

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ టెట్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఆన్‌లైన్ దరఖాస్తులు ఏప్రిల్ 11 నుంచి ప్రారంభమైనాయి. ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. టెట్ ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ పరీక్ష 2025 జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తారు.